Grams : 'OPVARSITY'
Fax : 0091-040-23544830, 23548433
E-mail : open@braou.ac.in

Phones : 040-23680295/289
Website: www.braou.ac.in
Portal: www.braouonline.in

# డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

విద్యార్థి సేవా విభాగం

రోడ్. నెం. 46, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ - 500 033.

Date: 10-06-2019

**ప్రియమైన విద్యార్థి,**

**విషయం: పూర్వపు విద్యార్థులు, డిగ్రీ రెండవ, మూడవ సంవత్సరం ఫీజు చెల్లించి చదువును కొనసాగించడం గురించి.**

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ కోర్సులో చేరిన మిమ్మల్ని అభినందిస్తున్నాం. మా విశ్వవిద్యాలయం రికార్డుల ప్రకారం మీరు కోర్సును పూర్తి చేయకుండా మధ్యలోనే నిలిపివేశారు. మీ వ్యక్తిగత కారణాలతో కోర్సును కొనసాగించలేకపోయారని భావిస్తున్నాం. అంత మాత్రాన మీరు నిరాశ చెందాల్సిన అవసరం లేదు. 2013-14 నుండి 2016-17 విద్యాసంవత్సరాల మధ్య డిగ్రీ కోర్సులో చేరి పూర్తి చేయనివారు ఈ విద్యాసంవత్సరం నుండి తమ చదువును తిరిగి కొనసాగించే అవకాశాన్ని యూనివర్సిటి కల్పిస్తోంది.

సార్వత్రిక విద్యావిధానంలో ఒక కోర్సులో ప్రవేశం పొందాక మధ్యలో చదువు నిలిపివేసినా, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేక పోయినా గరిష్ఠ కాలపరిమితిలో ఆ కోర్సును పూర్తి చేసి డిగ్రీ పొందే అవకాశం ఉంది. మీరు మొదటి సంవత్సరం ఫీజు చెల్లించి డిగ్రీ కోర్సులో చేరాక రెండో సంవత్సరం, మూడో సంవత్సరం ట్యూషన్ ఫీజు చెల్లించకపోయినా, పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేక పోయినా **గరిష్ట కాలపరిమితి (అడ్మిషన్ తీసుకున్న సంవత్సరంతో సహా 9 సంవత్సరాలు)లోగా ఫీజులు చెల్లించి, పరీక్షలు రాసి పూర్తి చేసుకోవచ్చు. మీరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేస్తున్నాం. ఫీజు బకాయిలను ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి.**

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వారు 2017-18 సంవత్సరము నుండి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారము B.A., B.Com., B.Sc. డిగ్రీలలో చేరబోవు విద్యార్థులకు CBCS (Choice Based Credit System) విధానాన్ని అనుసరించి బోధనాంశాలను ప్రవేశ పెట్టింది.

ఈ విశ్వవిద్యాలయములో 2016-17 వరకు అమలులో ఉన్న నియమాల ప్రకారం అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులందరికి మూడు సంవత్సరాలవరకు అనగా 2019 సం॥ము వరకు పాత సిలబస్ ప్రకారము పుస్తకాలు ఇవ్వబడతాయి, పాత పుస్తకాల సిలబస్ ప్రకారము పరీక్షలు వ్రాసుకునే అవకాశము 2022 సం॥ము వరకు కలదు. ఆ తదుపరి పాత సిలబస్ పుస్తకాలు యివ్వబడవు. అయితే పైన తెలుసబడిన పూర్వపు విద్యార్థులకు 2022 సం॥ము సప్లిమెంటరీ వరకు పాత సిలబస్ ప్రకారము పరీక్షలు నిర్వహించబడతాయి. ఒకవేళ పైన తెలుపబడిన పూర్వపు విద్యార్థులు 2022 సం॥ సప్లిమెంటరీ పరీక్షల వరకు ఉత్తీర్ణులు కాకపోతే కొత్త సిలబస్ CBCS ప్రకారము పరీక్షలు వ్రాయవలసి ఉంటుంది.

ఈ పూర్వ విద్యార్థులు కొత్త సిలబస్ ప్రకారంగా 2025సం॥ము సప్లిమెంటరీ పరీక్షల వరకు మాత్రమే అనుమతింపబడతారు. ఎట్టి పరిస్థితిలోను యూనివర్శిటి 2022 సం॥ము తరువాత పాత సిలబస్‌తో పరీక్షలు నిర్వహించదు. కావున పాత విద్యార్థులందరు ఈ తెలుపబడిన విషయాలను క్షుణ్ణంగా తెలుసుకుని తదనుగుణంగా త్వరగా తమతమ డిగ్రీ కోర్సులను పూర్తి చేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

**కేవలం మొదటి సంవత్సరం ఫీజు చెల్లించిన విద్యార్థులు:**

మొదటి సంవత్సరం ఫీజు చెల్లించి అడ్మిషన్ తీసుకుని, కోర్సును కొనసాగించకుండా వదిలిపెట్టిన విద్యార్థులు ఈ లేఖ అందగానే కోర్సులో చేరిన అధ్యయన కేంద్రానికి వెళ్లి రెండు, మూడు సంవత్సరాలకు సంబంధించిన ట్యూషన్ ఫీజు చెల్లించండి. ఫీజును ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి. ఇందుకుగాను యూనివర్శిటి పోర్టల్ (www.braouonline.in) లోకి వెళ్లండి. ఆ తరువాత U.G. II Year Registration Form పై క్లిక్ చేయండి. Window open అవుతుంది. ఆ వెంటనే ఆ ఫాంలో మీ అడ్మిషన్ నెంబర్‌ను, Date of Birth ను టైప్ చేయండి. అలా చేసి Submit పై క్లిక్ చేయండి. మీకు సంబంధించిన వివరాలు అంటే పేరు, తండ్రి పేరు, మీడియం, విద్యార్హతలు, అడ్రస్, సామాజిక హోదా, మీ మొబైల్ నెంబర్ మొదలైనవి వస్తాయి. ఈ దశలో మీరు మీ అడ్రస్‌ను, మొబైల్ నెంబర్‌ను మార్చుకోవాలనుకుంటే మార్చుకోవచ్చు. ప్రధానంగా మీరు ఇప్పుడు చేయాల్సింది ఏమంటే II Year లో Optional Subjects ను ఎంపిక చేసుకోవాలి. ఈ ఎంపిక అనేది మీరు చదవాలనుకునే డిగ్రీని బట్టి ఉంటుంది. మీరు B.A. చదవాలనుకుంటే Programme of Study లో B.A. ని ఎంపిక చేసుకుని, దానికి అనుగుణంగా సోషల్ సైన్స్ విభాగంలోని ఏ మూడు సబ్జెక్టులైనా ఎంపిక చేసుకోవచ్చు లేదా ఆర్ట్స్ విభాగంలోని ఏ మూడింటినైనా ఎంపిక చేసుకోవచ్చు. గుర్తుంచుకోవాల్సిందేమంటే, B.A. డిగ్రీ కోసం కనీసం రెండు సబ్జెక్టులను సోషల్ సైన్సు విభాగంలో గాని, ఆర్ట్స్ విభాగంలో గాని ఎంపిక చేసుకుని, మూడవ సబ్జెక్టును మరే విభాగం నుండైనా ఎంపిక చేసుకునే సౌలభ్యం ఉంది. అలాగే B.Com. కోసం B.Com. Programme పై క్లిక్ చేసిన తరువాత, కామర్స్ విభాగంలో గల Group-A (08); Group-B (09); Group-C(10) లను ఆప్షనల్ సబ్జెక్టులుగా ఎంపిక చేసుకోవచ్చు లేదా 08, 09 సబ్జక్టులను తప్పని సరిగా తీసుకుని, మూడవ ఆప్షనల్ సబ్జెక్టుగా మరే ఇతర విభాగం నుంచైనా ఎంపిక చేసుకోవచ్చు. మీరు B.Sc. చదవాలనుకున్నట్లయితే, అందుకు మీకు తగిన విద్యార్హతలు ఉండాలి. అవి: మీరు ఇంటర్మీడియట్ M.P.C. లేదా Bi.P.C. తో పాసై ఉండాలి. లేదా సైన్స్ అండ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూషన్‌లో లేదా డిపార్ట్‌మెంట్‌లలో ఒక సంవత్సరం పని చేసిన అనుభవం ఉండి ఉండాలి. అలా అర్హతలు కలిగినవారు సైన్స్ విభాగంలో కోడ్ నెం. 11 నుండి 16 వరకు గల సబ్జెక్టులలో ఏ మూడింటినైనా ఎంపిక చేసుకోవాలి. లేదా ఈ సబ్జెక్టులలో కనీసం రెండింటినైనా ఎంపిక చేసుకుని, మూడవ సబ్జెక్టును మరే ఇతర విభాగం నుంచైనా ఎంపిక చేసుకోవచ్చు. మీరు ఎంపిక చేసుకున్న సబ్జెక్టుల ప్రకారం ఫీజు ఎంత చెల్లించాలో కంప్యూటర్ మానిటర్‌పైనే సూచించడం జరుగుతుంది. B.A. లేదా B.Com లేదా B.Sc. లలో ఏదో ఒక దానిని ఎంపిక చేసుకుని ఆప్షనల్ సబ్జెక్టులను నిర్ణయించిన తరువాత Submit పై క్లిక్ చేస్తే, అప్లికేషన్ ఒక ప్రత్యేక నెంబర్‌తో మానిటర్‌పై కనబడుతుంది. ఆ నెంబర్ మీదనే ఫీజు చెల్లించాలి. ఈ ఫీజును మీరు TS / AP Online సెంటర్‌లో గాని, డెబిట్ / క్రెడిట్ కార్డు ద్వారా గాని అప్లికేషన్ నెంబర్ పైనే చెల్లించాలి. అలా చెల్లించగానే మీకు రశీదు వస్తుంది. మీరు పాత బ్యాచ్‌వారు కాబట్టి 3 వ సంవత్సరం ఫీజును కూడా చెల్లించవచ్చు. డెబిట్ / క్రెడిట్ కార్డుల ద్వారా ఫీజును చెల్లించాలనుకుంటే మీరు మీ కార్డులనే ఉపయోగించండి. ఎందుకంటే అలా చెల్లించేటప్పుడు ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే, ఆ డబ్బు మీ ఖాతాకే మళ్ళీ చేరుతుంది.

**కేవలం మూడవ సంవత్సరం మాత్రమే ఫీజు బకాయి ఉంటే:**

మీరు మొదటి, రెండవ సంవత్సరం ఫీజు ఇప్పటికే చెల్లించి మూడవ సంవత్సరం ఫీజు చెల్లించకుండా కోర్సు వదిలిపెట్టి ఉంటే, ఆ మేరకు ట్యూషన్ ఫీజు చెల్లిస్తే సరిపోతుంది. రెండో సంవత్సరంలో ఫీజును ఎలా చెల్లించాలో వివరించాము కాబట్టి, మూడవ సంవత్సరానికి కూడా అదే విధంగా చెల్లించాలి.

**ట్యూషన్ ఫీజు వివరాలు:**

| | | |
|---|---|---|
| రెండో సంవత్సరం | - | రూ. 2000/- |
| మూడవ సంవత్సరం | - | రూ. 2000/- |

బి.ఎస్సీ (సైన్స్ విద్యార్థులు) ఒక్కో సబ్జెక్టుకు ల్యాబ్ ఫీజు రూ. 1200/- అదనంగా చెల్లించాలి.

**గమనిక:**

ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కూడా పూర్తి ఫీజు చెల్లించాలి (ఎటువంటి మినహాయింపు ఉండదు)

ట్యూషన్ ఫీజును ప్రాక్టికల్ ఫీజును కలిపి ఆన్‌లైన్‌లోనే చెల్లించాలి.

ఈ విషయంలో మీకు ఏమైనా అనుమానాలుంటే మీ సమీపంలోని అధ్యయన కేంద్రంలో సంప్రదించండి.. యూనివర్శిటి కేంద్ర కార్యాలయంలోనూ (040- 23680296, 040-23680284, 040-23680281) సంప్రదించవచ్చు. కింద పేర్కొన్న Help Desk నెంబర్లకు ఫోన్ చేసి కూడా కావాల్సిన సమాచారాన్ని పొందవచ్చు.

| HELP DESK |
|---|
| 7382 9295 70 |
| 7382 9295 80 |
| 7382 9295 90 |
| 7382 9296 00 |

**చివరి గడువు:**

రెండవ మరియు మూడవ సంవత్సరం ఫీజు చెల్లించడానికి చివరితేది: **16-08-2019**

రూ. 200/- అపరాధ రుసుముతో : **31-08-2019**

అభినందనలతో

డైరెక్టర్
విద్యార్థి సేవా విభాగం

PRINTED
MATTER

**ON I.G.S. ONLY**
**BOOK POST**

## II & III YEAR

To ____________________

____________________

____________________

____________________

From:
DIRECTOR
STUDENT SERVICES BRANCH
Dr. B.R. Ambedkar Open University
Prof. G. Ram Reddy Marg, Road No. 46,
Jubillee Hills, Hyderabad - 500 033.